

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## దండాలు...దండాలు...కలువాయమ్మ తల్లి

**కలువాయి డిసెంబర్ 23 ప్రభాతవార్త** దండాలు...దండాలు ...కలువాయమ్మ శతకోటి దండాలు మాయమ్మ అంటు గ్రామ శక్తి స్వరూఫిణి శ్రీ కలువాయమ్మ తల్లిని భక్తులు వేడుకుంటు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ తల్లి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు విశేష అలంకరణ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం దేవస్దానం నందు నిర్వహించారు.శుక్రవారం కావడంతో ఆలయం నందు మహిళలు ప్రత్యేక దీపాలంకరణతోపాటు రాహుకాల పూజలు నిర్వహించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే దీపాలంకరణలో గ్రామశక్తి భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయం నందు జరిగిన ఈకార్యక్రమాలకు ఉభయకర్తలుగా కొలపర్తి సురేష్ రజనీ దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యవహారించారు. అదే విధంగా ప్రతి మాసం అమావస్యనాడు జరిగే దేవి హోమాలలో భాగంగా శుక్రవారం అమ్మవారి సన్నిధానం నందు మహాగణపతి దుర్గా మూల మంత్రహోమాలు ప్రతే ్యక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా పామూరు హరి,సురేఖ దంపతులు వ్యవహారించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు.గ్రామ సుభిక్షం కొరకు ప్రతి మాసం దేవస్దానం నందు మూల మంత్ర హోమాలను ఉభయకర్తల సహకారంతో నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు,పూజారులు తెలిపారు.

## దుకాణదారుడికి రూ.7,03,750ల నష్టపరిహారం



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** దుకాణదారుడికి రావాల్సిన ఇన్సూరెన్స్ పాలసీ క్లెయిమ్ రూ. 7,03,750లు చెల్లించాలని నెల్లూరు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమిషన్ ప్రెసిడెంట్ జింకా రెడ్డి శేఖర్ శుక్రవారం తీర్పు ఇచ్చారు. ఈ మేరకు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీని ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వివరాలిలా ఉన్నాయి... నెల్లూరు పట్టణానికి చెందిన సయ్యద్ నజీర్ అహ్మద్ తనకు ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి రావాల్సిన దుకాణదారుల ఇన్సూరెన్స్ పాలసీ క్లెయిమ్ కోసం 2020 డిసెంబరు 07న వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు దాఖలు చేసి యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్‌ను ప్రతివాదిగా చేర్చారు. కేసును విచారించిన వినియోగదారఉుల కమిషన్ ప్రెసిడెంట్ జింకారెడ్డి శేఖర్ యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ సేవా లోపాన్ని నిర్ధారించి క్లెయిమ్ తాలూకా మొత్తంలో దుకాణదారుడు 75 శాతం అర్హత కలిగి ఉన్నాడని నిర్ధారించి దుకాణదారుడికి రూ.7,03,750లు 2019 ఆగస్టు 25వ తేదీ నుంచి 9 శాతం వడ్డీతో చెల్లించాలని, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.3వేలు చెల్లించాలని ఆదేశించారు. ఈ తీర్పు కార్యక్రమంలో సభ్యులు వెంకటేశ్వర్లు, బాలసుధా తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు



**నెల్లూరు డిసెంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ అధ్యక్షతన ఊరందూరు.సురేంద్రబాబు ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్రలు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ క్రిస్టియన్ పేరు చెప్పుకుని అధికారంలోకి వచ్చిన జగన్ ఆ పండుగ కార్యక్రమాలకే పంగనామాలు పెడుతున్నాడని ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను ఆపేశారని, టీడీపీ హయాంలో దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా మార్చాలన్న ప్రతిపాదనలు పంపామని తెలిపారు. టీడీపీ హయాంలో పేద ఆడబిడ్డల పెళ్ళిళ్ళకు రూ.50వేలు ఇచ్చేవారమని, దానిని ఆపేశారని, రూ.16కోట్లు నిధులను క్రైస్తవ భవన నిర్మాణానికి మంజూరు చేశామన్నారు. జెరూసలేం యాత్రికులకు రూ.20నుండి 40వేలు ఆర్థిక సహాయం అందించి, క్రిస్మస్ కానుకను ఇచ్చేవారమని జగన్ వాటన్నింటినీ తుంగలో తొక్కేశాడన్నారు. ఏపీలో దళితులు, మైనార్టీలు, క్రిస్టియన్లు మూడు అన్నం తినే పరిస్థితులు కూడా లేవన్నారు. జగన్‌పైన బటన్ నొక్కితే కింద అధికారులు రివర్స్ బటన్ నొక్కుతున్నారని కేవలం ఒక చిన్న పంచాయతీలో 40 పింఛన్లు తొలగించారన్నారు. ఏపీలో ప్రజలను ఆ శాంతిధూత ఏసే కాపాడాలన్నారు. అనంతరం అబ్దుల్‌అజీజ్ మాట్లాడుతూ తాను మేయర్‌గా గెలిచినప్పటి నుంచి ఇప్పటి వరకు రాజకీయాలను పక్కనపెట్టి ప్రీక్రిస్మస్ చేస్తున్నానని కొంతమందిలా ఎన్నికల సమయం దగ్గర పడిందని చేయడంలేదన్నారు. క్రైస్తవ సోదరులకు దాదాపు 22ఏళ్ళుగా స్మశాన వాటిక లేదంటే టీడీపీ హయాంలో అల్లీపురంలో ఐదు ఎకరాల కార్పొరేషన్ స్థలాన్ని కేటాయించామన్నారు. రాజుకు ప్రజల యొక్క లాభం క్షేమం కోరే ఉండాలని, యేసు ప్రభు మన రాజుకు ప్రజలపై ప్రేమ కలిగే విధంగా జగన్‌కు బుద్ధి ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే పాశం.సునీల్, మాజీమంత్రి పరసారత్నం, మాజీ ఎమ్మెల్యే కొమ్మి.లక్ష్మయ్యనాయుడు, కంభం.విజయరామిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం.వెంకటరమణారెడ్డి, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు జడ్.శివప్రసాద్, నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పికెపాడులో తెల్లరాయి అక్రమ తవ్వకాలు - జెసిబి సీజ్



**చేజర్ల,డిసెంబర్23ప్రభాతవార్త:** చేజర్ల మండలం తూర్పుకంభంపాడులోని సిజెఎఫ్ఎస్ పొలాల్లో అక్రమంగా తెల్లరాయిని తీస్తున్న వాహనాలను శుక్రవారం రెవెన్యూ అధికారులు దాడులు చేసి సీజ్ చేశారు . గ్రామ సమీపంలోని సిజెఎఫ్ఎస్ పొలాల్లో ఇటీవల తెల్లరాయిని తవ్వుతున్నారు. విషయాన్ని గ్రహించిన విఆర్ఒ మహేష్ తహసిల్దార్‌కు తెలియజేశారు. ఇన్‌చార్జ్ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు విఆర్ఒ పుచ్చకట్ల మహేష్ జెసిబిని సీజ్ చేశారు. తెల్లరాయిని అనుమతిలేని ప్రదేశంలో తవ్వడం అక్రమమని రెండు టిప్పర్ల యజమానిపై కేసు నమోదు చేసి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. మండలంలోని పలు చోట్ల రాత్రివేళల్లో తెల్లరాయి తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం అందిందని అలా చేసినవారిపై కఠినచర్యలు తీసుకుంటామని తహసిల్దార్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

## రైతులు సుభిక్షంగా ఉండాలంటే జనసేన అధికారంలోకి రావాలి



**నెల్లూరు,డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉండాలంటే తమ పార్టీ అధికారంలోకి రావాల్సి ఉంటుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన జనసేన నగర అధ్యక్షులు దుగి ్గశెట్టి సుజయ్‌బాబుతో కలిసి రూరల్‌మండలం కలివెలపాలెంలో పొల్లాలోని రైతుల వద్దకు వెల్లి వారిని పరామర్శించారు. వారి కష్టసుకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతు దినోత్సవం సందర్భంగా వారికి శుభాక్షాంక్షలు తెలిపారు. ఆరుగాలం కష్టపడి రైతులు పంటలను పండించకోతే మనం తినడానికి తిండి కూడా ఉండదన్నారు. రాష్ట్రంలో రైతులు చిరునవ్వులు చిందించినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రైతులు గిట్టుబాటు ధరలు లేక నానా కష్టాలు పడుతున్నారన్నారు. నిత్యావసరాలు, ఎరువులు, విత్తనాలు, కరెంటు, వంటి చార్జీలు అధికంగా పెరగటంతోపాటూ వ్యవసాయ కూలీల కొరతతోకూడా రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందన్నారు. కౌల రైతులు అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడా ప్రభుత్వానికి వారిని ఆదుకునే అక్కరకూడా లేకుండా పోయిందని ఏద్దేవా చేశారు. తమ అధినేత కౌల రైతుల ఆత్మహత్యలకు చూసి చెలించిపోయారని, రాష్ట్రంలో 3000మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతే వారి కుటుంబాలను ఆదుకునేందుకు తమ అధినేత వారి సొంత నిధులనుండి ఒక్కో కుటుంబానికి రూ.1 లక్ష చొప్పున అందిచిన ఘనత తమకే దక్కుతుందన్నారు. నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు ఆరుగాలం కష్టపడి నిచేసిన రైతు రెండుపూటలా కడుపు నుండి అన్నం తినే పరిస్థితులు ప్రస్తుతం ఈ రాష్ట్రంలో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉండాలంటే రానున్న ఎన్నికల్లో తమపార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. జనసేన నాయకులు కలువాయి సుధీర , షబ్బీర్, ఉదయ్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

## ప్రత్యేకాలంకారంలో దర్శనమిచ్చిన కామాక్షితాయి



**బుచ్చి డిసెంబర్ 24 ప్రభాతవార్త** జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారు ప్రత్యేకాలంకారంలో బక్తులకు దర్శనమిచ్చారు.శుక్రవారం అమ్మవారికి అభిషేకం, నవావరణ,ఖడ్గమాల సహస్రనామార్చన పూజలు నిర్వహించారు.స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాబిషేకాలు నిర్వహించారు.కుంకుమార్చన, పల్లకీసేవ నిర్వహించారు. భక్తులు శ్రీవార్ల అన్న ప్రసాదం స్వీకరించారు. దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంపతులు దేవస్దాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు పాలక మండలి సభ్యులు టి నందకుమార్, క్యాక్రమాలను పర్యవేక్షించారు.

# చుక్కల భూముల సమస్యపై త్వరలో ఉత్తర్వులు



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** జిల్లాలోని 32,331 ఎకరాల చుక్కల భూముల సమస్యను ఒకే విడతలో పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఉదయం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, వెంకటగిరి, కందుకూరు, నెల్లూరు గ్రామీణ, ఉదయగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి, మానుగుంట మహిధర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలతో కలిసి మంత్రివర్యులు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చుక్కల భూములు, వ్యవసాయము - పంట నష్టపరిహారం, నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు, విద్య, వైద్యం, ఆరోగ్యం, జలజీవన్ మిషన్, రహదారులు భవనాలు, జల వనరులు తదితర అంశాలపై మంత్రివర్యులు సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జిల్లాలో ప్రధానంగా ఉన్న చుక్కల భూముల సమస్య రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో పరిష్కారానికి నోచుకుంటుందన్నారు. గతంలో దాదాపు జిల్లాలో అనేక నిబంధనలు ఉన్నాయని, ఒక్కో రైతు దరఖాస్తు చేసుకోవడం, వాటికి సంబంధించి పూర్తి స్థాయిలో విచారించి అధికారులు ఆదేశాలు జారీ చేసేవారన్నారు. నేడు అలాంటి పరిస్థితి లేకుండా జిల్లాలో 32,331 ఎకరాల చుక్కల భూములకు ఒకే విడతలో ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా 40వేల మంది రైతులకు లబ్ది చేకూరే విధంగా వారికి సంబంధించి 22578 సర్వే నెంబర్లలో నిషేదిత భూముల జాబితా నుంచి తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి త్వరలో ఆదేశాలు వస్తున్నాయన్నారు. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న రైతాంగానికి ఇది ఒక గొప్ప వరమన్నారు. ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందుబాటులోకి తెచ్చి పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. అలాగే ఎక్కడ పంట నష్టం వాటిల్లిందో వాటి అంచనాలు తయారు చేయించి ఈ సీజన్ ముగిసే లోపు సంబంధిత రైతుల ఖాతాలకు నష్టపరిహారం జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాలలో అవసరమైన ఎరువుల నిల్వలు కావలసినంత అందుబాటులో ఉంచామని, సొసైటీలలో కూడా బఫర్ స్టాకు ఉంచామన్నారు. ఎక్కడైనా డీలర్లు మార్కెట్‌లో ఒక్క రూపాయి అదనంగా విక్రయించినా వెంటనే ఆ దుకాణాలను సీజ్ చేయాలని అధికారులకు సూచించామన్నారు. కోవిడ్ కొత్త వేరియంట్ బిఎఫ్ 7 రాబోతున్న నేపథ్యంలో అన్ని ముందస్తు ఏర్పాట్లు సమీక్షించామన్నారు. ఎటువంటి పరిస్థితులోనైనా ఎదుర్కోవడానికి జిల్లా అధికార యంత్రాంగం అంతా సంసిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో జలజీవన్ మిషన్‌కు సంబంధించి రూ.7వేల కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని, త్వరలో టెండర్లు పిలిచి వెంటనే పనులు ప్రారంభించి ప్రతి ఇంటికి కొళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం మరో మూడు నాలుగు రోజుల పాటు కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సాంకేతిక పరిజ్ఞానాన్ని చిన్న వయసులోనే పిల్లలకు అందించాలని లక్ష్యంతో ట్యాబ్‌ల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. రాబోయే రోజుల్లో గుణాత్మక విద్యను విద్యార్థులకు అందించాలని సత్సంకల్పంతో ప్రభుత్వం ఉందన్నారు. ఎన్నడూ లేనని విధంగా జిల్లా అధికంగా విస్తరిస్తుందన్నారు. నుడా పరిధిలోకి అన్ని మండలలాలను తీసుకురావడం జరిగిందన్నారు. అన్ని పట్టణాల్లో అర్బన్ ఇల్లు మంజూరు చేశామన్నారు. అందులో 50 శాతం నిర్మాణాలు పూర్తయ్యాయని చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నాయని శాసనసభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారన్నారు. గ డప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు ఇంటింటికి తిరిగినప్పుడు వారి దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ పరిధిలో పూర్తి చేయగలిగినని వెంటనే పూర్తి చేస్తామని, అలాగే రాష్ట్ర స్థాయిలో చేయాల్సినవి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నెల్లూరు సర్వజన ఆసుపత్రిలో మునుపెన్నడూ లేని విధంగా వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు ప్రవేశపెట్టి వైద్య సిబ్బందిని కావల్సినంత మేరకు నియామకం చేయడం జరిగిందన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మంత్రికి వివరిస్తూ జిల్లాలో పంట నష్టం అంచనాలు ఇప్పటికే పూర్తయ్యాయని, నుడా పరిధిలోఎని లేఅవుట్‌లలో తోరణాల నిర్మాణానికి మంజూరు ఉత్తర్వులు జారీ చేశామన్నారు. నాడు నేడు కింద చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు వచ్చే ఫిబ్రవరి మాసాంతానికి పూర్తవుతాయన్నారు. వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల స్థలాలు అన్యాక్రాంతా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గూడూరు - రాజంపేట రహదారి మార్గంలో ఇటీవల వర్షాలకు బాగా గుంతలు ఏర్పడ్డాయని, వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహిధర్‌రెడ్డి మాట్లాడుతూ రాళ్లపాడు ప్రాజెక్టుకు సజావుగా నీరు చేరే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. జలజీవన్ మిషన్ కింద తన నియోజకవర్గంలో తక్కువ పనులు మంజూరు చేశారని, వాటిని మరింత పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తాను లేవనెత్తే ప్రజా సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా మానవీయ దృక్పథంతో చూడాలని ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ప్రశ్నిస్తున్నానన్నారు. నియోజకవర్గంలో దెబ్బ తిన్న ప్రాంతాల మరమ్మతు పనులు జలవనరుల శాఖ అధికారులు చేపట్టడంలేదన్నారు. సౌత్‌మోపూరులో ఇటీవల వర్షాలకు ఎస్సీ ఎస్టీ రైతులకు చెందిన 150 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని, ఎవరు బాధ్యత తీసుకుంటారని ప్రశ్నించారు. అంతే కాకుండా డీకేడబ్ల్యూ కళాశాల - డైకాస్ రహదారి, గొల్లకుదురు - సజ్జాపురం రహదారి, కోడూరుపాడు , నారాయణరెడ్డిపాడు, ములుమూడి - తాటిపర్తి రహదారి మార్గాఆలు, పొట్టేపాడు కలుజు వంతెన నిర్మాణం వంటి పనులను అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వావిలేటిపాడు అక్కచెరువు పాడు వైఎస్ఆర్ జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు లేక సరైన పురోగతి లేదన్నారు. బారాషహీద్ దర్గాకు రూ.15 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేసిన నిధులు ఇంకా విడుదల కాలేదన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పొగాకు, పసుపు పంటలు దాదాపు 200 ఎకరాల్లో వేశారని, పంట నష్టం అంచనాలను సజావుగా చేపట్టాలని కోరారు. అనంతరం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పంట సాగుదారు హక్కు పత్రంపై అవగాహన గోడపత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీల విజేతకు మంత్రి కాకాణి అభినందన



**నెల్లూరు,డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య** ఈనెల 21నుండి పశ్చిమగోదావరి జిల్లా అత్తిలిలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెస్‌పోటీలు అండర్-17 బాలికల విభాగంలో నగంరలోని స్దానిక వేదాయపాళెంలోని శ్రీ సాయి మహావిద్యాలయ పాఠాశాల విద్యార్థి సిహెచ్.యోచన అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయిలో ప్రధమబహుమతిని సాధించింది.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టి.నారాయణ, ప్రతక గ్రహీత యోచనలు శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాధపూర్వకంగా కలిశారు. యోచన రాష్ట్ర పోటీల్లో ప్రధమస్థానాన్ని సాధించటం గర్వకారణమని భవిష్యత్‌లో మరన్ని విజయాలు సాధించాలని మంత్రి కాకాణి ఆకాంక్షించారు. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతు తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యతోపాటూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్నీ విభాగాల్లో ఉత్తమ శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. తమ విద్యార్థి రాష్ట్రస్థాయిలో పోటీల్లో విజయం సాధించటం జిల్లాకే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో 50 మున్సిపాలిటీ హ్యాండ్‌వాష్ స్టేషన్లు




**నెల్లూరు టౌన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో 50 మున్సిపాలిటీ హ్యాండ్‌వాష్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర తెలిపారు. నెల్లూరు నగరంలోని మహిళా స్వశక్తి భవనం వద్ద శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ మొహమ్మద్ ఖలీల్ అహ్మద్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమము, ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో వివిధ శాఖల సమన్వయంతో అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి లక్ష్యంలో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), యూనిసెఫ్ సంస్థ సహకారంతో అన్ని పట్టణాలలోని ప్రజలకు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, నీటి నిర్వహణ మరియు ఋతుక్రమ పరిశుభ్రత వంటి అంశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ ప్రజల ప్రవర్తనలలో సానుకూల మార్పు తీసుకొస్తుందన్నారు. ఈ కార్యక్రమాలకు అనుగుణంగా ఎంపిక చేసిన 50 మున్సిపాలిటీలలో పట్టణ మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో 500 లీటర్ల నీరు మంరియు 10 లీటర్ల లిక్విడ్ సోప్ సామర్థ్యమున హ్యాండ్ వాష్ స్టేషన్లను యూనిసెఫ్ సౌజన్యంతో మెప్మా సంస్థ ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ నెల 23వ తేదీ నుంచి 27వ తేదీల మధ్యలో హ్యాండ్‌వాష్ స్టేషన్లను సంబంధిత ప్రజా ప్రతినిధుల ద్వారా ఎంపిక చేసిన అన్ని పట్టణాలలో ప్రారంభిస్తున్నామన్నారు. ఈ హ్యాండ్‌వాష్ స్టేషన్ల ద్వారా పట్టణ ప్రజలకు చేతుల పరిశుభ్రత ద్వారా కోవిడ్ మరియు ఇతర అంటురోగాల బారిన పడకుండా వారిని వారు కాపాడుకునేలా ప్రత్యక్షంగా అవగాహన కల్పించడంతో పాటు అన్ని ముఖ్య సందర్భాల్లోనూ చేతులను పరిశుభ్రపరచుకోవడాన్ని ఒక ఆరోగ్యకర అలవాటుగా మార్చుకునే విధంగా మెప్మా సంస్థ అవగాహనను మహిళా సంఘ సభ్యులు మరియు పట్టణ పేదలు ఎక్కువగా సందర్శించే ప్రాంతాల్లో ఈ హ్యాండ్‌వాష్ స్టేషన్లు ఏర్పాటు చేయబడుతుంది. దీనికి అవసరమైన నీటి వసతి మరియు డ్రైనేజీ సౌకర్యం ఉండేలా తగు చర్యలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా ఈ హ్యాండ్ వాష్ స్టేషన్లు సంబంధిత పట్టణ మహిళా సమాఖ్యల ద్వారా నిర్వహించబడుతుందన్నారు.

## అనుమతులు లేని కట్టడాలను తొలి దశలోనే గుర్తించాలి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** నగరవ్యాప్తంగా జరుగుతున్న నూతన భవనాల నిర్మాణాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ నిర్మాణాలన్ని నగరపాలక సంస్థ అనుమతులు పొందేలా పర్యవేక్షించాలని సచివాలయ వార్డు ప్రణాళికా కార్యదర్శులను కమిషనర్ డి.హరిత ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం, వార్డు సచివాలయ ప్రణాళిక కార్యదర్శులతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భవన నిర్మాణ సామగ్రి, పాత భవనాలను కూల్చిన శిథిలాల వీధులు, రోడ్లను ఆక్రమించుకుని ప్రజలకు అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించాలని సూచించారు. రోడ్లపై అక్రమంగా భవన నిర్మాణ సామగ్రి కనిపిస్తే నోటీసులు జారీ చేసి అపరాధ రుసుము వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. లేఅవుట్ రెగ్యులైజేషన్ పథకంపై భూమి యజమానులకు అవగాహన పెంచి పథకం అమలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంలో భాగంగా వార్డుల పరిధిలోని అసెస్‌మెంట్‌లను రీసర్వే చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని కమిషనర్ అండ్ డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశాలను అనుసరించి రీసర్వే పనులను పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న ఎల్ఆర్ఎస్ ప్యాట్రన్స్, అప్లికేషన్‌లను సమీక్షించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనుమతులు లేని కట్టడాల నిర్మాణాలను తొలి దశలోనే గుర్తించి అడ్డుకోవాలని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికల విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గొల్లపాలెం ఆశ్రమ పాఠశాలకు కిషోర్ వితరణ



**కోవూరు,డిసెంబరు 23ప్రభాతవార్త :** అల్లూరు మండలం గొల్లపాలెంలోని ఆశ్రమ పాఠశాలకు శుక్రవారం పాఠశాలలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో న్యూ లిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ కిషోర్-అనిత దంపతులు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమ నిర్వాహకులు రామచంద్రశరత్‌కు రూ. 50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ ఎంతోమంది అనాథలను చేరదీసి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న ఈ ఆశ్రమ నిర్వహణకు కిషోర్ దంపతులు పెద్ద మనస్సు చేసుకుని 50 వేలు అందజేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు కార్పొరేషన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, పాస్టర్ ప్రతాప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. అంతకుముందు పాఠశాలలో 3 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఎంపీడీవో శ్రీహరి, కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, రామచంద్ర శరత్ చేతుల మీదుగా ప్రారంభించారు.

## కిక్ బాక్సింగ్‌లో జడ్పీ బాలికల ప్రతిభ

**కోవూరు,డిసెంబరు 23ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు సంబంధించిన 16 మంది విద్యార్థులు అండర్-17, అండర్-19 భాగంలో ఈ నెలలో పెనుబల్లిలో జరిగిన జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థులను మంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులుగా తయారు చేసేందుకు కృషి చేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ దేవి, పీఈటీ వెంకట సుబ్బమ్మలను ప్రత్యేకంగా అభినందించారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత పేరు తేవాలని ఆకాంక్షించారు. జనవరి నెలలో తూర్పు గోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ దేవిక తెలిపారు.

## మనమందరం వినియోగదారులమే



**నెల్లూరు టౌన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ నిద్ర లేచిన దగ్గర నుంచి నిద్రపోయే వరకు ఎన్నో వస్తువులు, సేవలు వినియోగిస్తుంటామని స్వచ్ఛంధ సేవా సంస్థల గౌరవాధ్యక్షులు ముదిగొండ శ్రీనివాసులు పేర్కొన్నారు. పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో జాతీయ వినియోగదారుల హక్కుల పర్యవేక్షణ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ కాలంలో వినియోగ దారులారా జాగ్రత్త, చూసి కొనుక్కోండి అనే నినాదం ఉండేది.. నేడు అంతా మారిపోయింది. అమ్మకదా రులారా జాగ్రత్త, చూసి అమ్మండి అనేది వచ్చిందని వివరించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లి గర్భంలో జీవం పోసుకున్నప్పటి నుంచి స్మశానానికి చేరే వరకు మనుషులందరూ వినియోగదారులేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్‌రాజు, మధుసూదన్, విశ్రాంత లేబర్ కమిషనర్ రాచపాళెం రఘు, కేతా సుధాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు పివి.నరసింహారావు



**నెల్లూరు డిసెంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం:** దివంగత నేత, మాజీ ప్రధానమంత్రి పివి.నరసింహారావు ఆదర్శప్రాయుడుని ఆయన అడుగుజాడల్లో నేటి రాజకీయ నేతలు, యువత ముందుకు సాగి దేశాభివృద్ధికి పాటుపడాలని తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్ అన్నారు. శుక్రవారం నగరంలోని బాలాజీనగర్‌లో ఉగాది సెంటర్లో పివి.నరసింహారావు 18వ వర్ధంతిని ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్ ఘనంగా నిర్వహించారు. నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పివి.నరసింహారావు బహుభాషా కోవిదుడు, సంస్కరణల కర్త, దేవానికి దశ దిశ నిర్దేశించిన పాలనాధ్యక్షుడు, రాజనీతి కర్మయోగని కొనియాడారు. ఈ దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకంరిచడమే కాకుండా తెలుగు వ్యక్తిగా ప్రపంచ దేశాల్లో భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేశారస న్నారు. ఆయన చరిత్రను భావితరాల వారు గుర్తుంచుకునేలా ప్రతి ఒక్కరు ఆయనను స్మరించుకో వాలన్నారు. నరసింహారావును ప్రపంచ దేశాలు గుర్తించాయి కాబట్టే, ప్రక్క రాష్ట్రమైన తెలంగాణలో శత జయంతి ఉత్స వాలు జరుపుకుంటున్నారని, దురదృష్టకరం ఏమిటంటే మన రాష్ట్రంలో ఆయన వర్ధంతిని జరుపుకో కపోవడమేనన్నారు. తెలంగాణకు చెందిన వ్యక్తి అయినా ఆంధ్రాలోని నంద్యాల నుంచి ప్రాతినిధ్యం వహించి, నంద్యాల పార్లమెంటు సభ్యుడుగానే ఈ దేశాన్ని పరిపాలించడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రా ప్రజలందరూ ఆయనను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కువ్వారపు.బాలాజీ, ఆకుల. హనుమంతురావు, ఉచ్చి.భార్గవ్, పసుపులేటి.మల్లిఖార్జున్, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తడక పల్లి.సుధారాణి, తడకపల్లి.రవీంద్రబాబు, సుభాన్‌భాషా, వేణు, పెంచలనాయుడు, బ్రాహ్మణ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

**కందుకూరు,డిశంబర్23,ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనను తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు విజయవంతం చేయాలని నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పిలుపునిచ్చారు.ఈ నెల 28,29,30 తేదీల్లో జరిగే ఇదే ఖర్మ అనే కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటున్నట్లు వివరించారు.ప్రజల్లోకి ఆయన వస్తున్నారని సమస్యలపై పోరాడుతున్నట్లు చెప్పారు.వైసీపి ప్రభుత్వ విధానాలవల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.ప్రజలకోసం పోరాడుతున్న చంద్రబాబునాయుడుకి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.కందుకూరునియోజకవర్గ ప్రజలు,మహిళలు పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు.మూడు రోజులపాటు నెల్లూరు జిల్లాలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడే చంద్రబాబునాయుడికి తోడుండాలని కోరారు.తెలుగుదేశం పార్టీలోని అన్ని వర్గాల వారు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాల ని రాజేష్ తెలిపారు.ఆర్థిక సహాయం.ఉలవపాడు మండలం కరేడులోని చేవూరు రామకోటేశ్వరమ్మ కుటుంబసభ్యులకు ఇంటూరి రాజేష్ ఆర్థిక సహాయంఅందజేశారు.అనారోగ్యంతో బాధపడుతున్న వారిని రాజేష్ ఆదుకున్నారు.శుక్రవారం కుంచాల వెంకటేశ్వర్లు,బిసిసంఘం నాయకులు ఆవుల నరసింహారావు,మత్రిబోయిన వెంకయ్య,టిడిపి నేతలు గోరెంట్ల బ్రహ్మయ్య,శ్రీనివాసరావు,చెలంచర్ల వెంకటేశ్వర్లు,సుబ్బరత్తమ్మ,అనసూర్యమ్మ తదితరులు హాజరై బాధిత కుటుంబాలకు చెక్కు అందజేశారు.

## వైఎస్సార్ భీమా నగదు అందజేత

**ఉలవపాడు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** మండలంలోని చాగొల్లు గ్రామానికి చెందిన ఒరుగంటి సుబ్బానాయుడు ఈనెల 20వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మట్టి ఖర్చుల నిమిత్తం వైఎస్సా ర్ భీమా పథకం ద్వారా సుబ్బానాయుడు భార్య ఒరుగంటి ప్రభావతికి శుక్రవారం నాడు రూ.10వేలు గ్రామ పంచాయతీ సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చంద్రశేఖర్, సచివాలయ కార్యదర్శి కోటేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ వంశీకృష్ణలు పాల్గొన్నారు.

## గోడపత్రిక ఆవిష్కరణ



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** నెల్లూరు నగరం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పంట సాగు దారు హక్కు పత్రంపై రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అవగాహన గోడ పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, ఇతర అధికారులు, శాసనసభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 31 వాహనాలు వేలంపాట



**ఉదయగిరి డిసెంబర్ 23 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని స్పెషల్ ఎన్‌పోర్స్ మెంట్ కార్యాలయంలో సెబ్ అధికారి రవీంద్రబాబు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్పెషల్ ఎన్‌పోర్స్ మెంట్ స్టేషన్ ఉదయగిరి కార్యాలయం డిప్యూటి కమీషనర్ నెల్లూరుఆర్‌సి ప్రకారం నెంబర్ 453-22-సి1 అనుసరించి సెబ్ నెల్లూరు వారి సమక్షంలో ఈనెల 31 న శనివారం రోజున మధ్యహ్నం 2 గంటలకు ఆత్మకూరులో ఉన్న సెబ్‌స్టేషన్ ఆవరణంలో బజాజ్‌సీటి 100 మోటార్‌సైకిల్,పోర్డ్‌పిఎస్‌టా కారు వేలం వేయబడునని ఆయన తెలిపారు.మోటార్ సైకిల్ ధర 3 వేలు,ధరవాత్తు 300, కారు ధర 20 వేలు ,ధరవాత్తు సోము ్మ 2 వేలు అని తెలిపారు.బహిరంగ వేలంలో పాల్గోనేవారు ఆధార్ కార్డు, పాన్‌కార్డు కలిగి ఉండాలని తెలిపారు. ఈ వేలం పాటలో ప్రభుత్వ ఖాజానకు తగినంత ధర రాకపోతే వేలంపాట రద్దు చేయుటకు,వాయిదా వేయుటకు వేలం వేసేవారికి పూర్తి అధికారాలు కలవని ఈ సందర్భంగా తెలిపారు.

## కొత్తపాళెంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి



**అల్లూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త:** ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం శ్రేణులు శుక్రవారం అల్లూరు మండల పరిధిలోని పురిణి పంచాయతీలోని కొత్తపాళెం వద్ద టిడిపి సీనియర్ నాయకులు బీద గిరిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపాళెం కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటుంటే మహిళలు కరెంటు బిల్లులు అధికమయ్యాయని, రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రస్తుతం రైతులకు ఎరువులు అందించడంలో విఫలమై బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వర్షాలకు పంటలు దెబ్బతింటే పరిశీలించే నాధుడే కరవయ్యారని చెప్పారన్నారు.ఈ సమస్యలన్ని మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతుల, ప్రజల పక్షాన నిలబడి టిడిపి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులురెడ్డి,నాయకులు రేబాల శంకర్‌రెడ్డి, బుర్లా కృష్ణారెడ్డి, హరీష్‌కుమార్‌రెడ్డి, అంబటి రాజేంద్ర, పలగాటి శ్రీనివాసులురెడ్డి, కావలి జగన్మోహన్‌రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన



**మర్రిపాడు,డిసెంబర్23ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం సీజనల వ్యాధులపై విద్యార్థులకు డాక్టర్ కల్పన అవగాహనా సదస్సునిర్వహించారు. దోమల నివారణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, టైఫాయిడ్ , డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో విస్తరణాధికారి నౌషాద్,సూపర్‌వైజర్ ఖాజామొహిద్దీన్, స్టాఫ్ నర్స్ ఇసి బీర్లబెంజిమన్ విద్యాలయ వైస్‌ప్రిన్స్‌పాల్ ఆదినారాయణరెడ్డి ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

**నెల్లూరు అర్బన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** జేఏసీ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పల్నాడు జిల్లా, నరసారావుపేట నియోజకవర్గం వరవకట్ట 17వ వార్డు నందు గత మంగళవారం జరిగిన హత్యా ఉదంతం దారుణమని ముస్లీం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ జియా ఉల్ హక్ అన్నారు. ఇబ్రహీం అనే 75 సంవత్సరాల వృద్ధుని అతి దారుణంగా బాలాజీ గౌడ్ అనే నిందితుడు పొడిచి చంపడం జరిగిందన్నారు. మసీదు మరియు కాంప్లెక్స్ వివాదంపై ఈ దుర్ఘటన జరిగిందన్నారు. ఈ విషయాన్ని మాట్లాడుతూ స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. ఇటువంటి సంఘటన ద్వారా ప్రజాస్వామ్యం మిగిలి ఉందా అనే సందేహం ఈ సంఘటన ద్వారా కలుగుతుందన్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని తెలిపారు. ముస్లీం, దళితులపై దాడులు చేస్తున్నా అధికారంలో ఉన్న పార్టీ నాయకులపై ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇస్తూ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సిరాజ్, అబ్దుల్ అజీజ్, అల్లావుద్దీన్, మొహమ్మద్ హనీఫ్, షేక్ మున్నా, షేక్ ముజాహిద్, హఫీజ్ ఉల్లా, షేక్ మున్వర్, పఠాన్ బాషా, షేక్ ఇబ్రహీం, షేక్ వసీం తదితరులు పాల్గొన్నారు. .

## సౌత్‌జోన్‌పుట్‌బాల్ క్రీడకు డి .ప్రసాద్ ఎంపిక

**విడవలూరు డిసెంబర్ 24 ప్రభాతవార్త:**సౌత్‌జోన్ పుట్‌బాల్ పోటీలకు విడవలూరుకు చెందిన డి ప్రసాద్ ఎంపికయ్యారు. సౌత్‌జోన్ అంతర్ విశ్వ విద్యాలయాల పుట్‌బాల్ క్రీడా పోటీలకు విడవలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడాకారుడు విక్రమ సింహపురి యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సుజాత తెలిపారు. ఈనెల 14 వ తేది నుండి 20 వ తేది వరకు కావలి జవహార్ బారతి కళాశాల ప్రాంగణంలో జరిగిన యూనివర్సిటీ పుట్‌బాల్ జట్టు ప్రత్యేక శిక్షణ శిబిరంలో శిక్షణ పొంది రాణించి తుది జట్టులో స్థానం పొందారని వివరించారు. ఈనెల 23 నుండి కేరళాలోని కాలికట్ యూనివర్సిటీలో జరగనున్న అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి సుజాత, ఫిజికల్ డైరక్టర్ ఎం .రవీంద్రబాబు,కళాశాల అద్యాపకులు, సిబ్బంది ప్రసాద్‌ను అభినందించారు.

## ప్రకృతి వ్యవసాయం ప్రతి రైతుకు తెలియాలి



**విడవలూరు డిసెంబర్ 23 ప్రభాతవార్త:** విడవలూరు మండలంలోని వావిళ్ల గ్రామంలో ఆర్‌బికె రిసోర్స్ కేంద్రంగా ప్రకృతి వ్యవసాయం,విస్తరించాలనే ఉద్దేశంతో రైతులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ డిజిటల్‌గ్రీన్ కో ఆర్డినేటర్ వెంకట్‌గౌడ్ జిల్లా నుండి ఐసిటి అసోసియేట్ ప్రసాద్,ఆర్‌హెచ్‌వైలు మరియు క్యాడర్స్‌తో ముఖాముఖిగా మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఆల్‌కేడర్స్ యూనిట్ ఇంచార్జిజ్, సునంద,మహేంద్ర, మల్లికార్జున, కవితరాణి,వావిళ్ల ఐసిఆర్‌పిఎస్ వరమ్మ,అనీల్ వెంకటేశ్వర్లు, ఐబి వాలింటర్లు ఇతర సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జగన్ పోవాలి....సైకిల్ రావాలి



**కందుకూరు,డిశంబర్23,ప్రభాతవార్త:** ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని టిడిపి నేతలు కందుకూరు నియోజకవర్గంలో విస్తృతంగా చేపట్టారు.పార్టీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు గ్రామగ్రామాన పర్యటిస్తున్నారు.ఆయన ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని 17వ వార్డులోని బంగారమ్మ దేవాలయప్రాంతంలో ఇదేఖర్మ కార్యక్రమం నిర్వహించారు.పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,మహిళా నాయకురాలు కల్లూరి శైలజ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న దురాగాతాలపై తెలిపారు.చెత్తపై పన్నులు వేసి ప్రజలపై భారం మోపారని చెప్పారు.చంద్రబాబు నాయుడు పాలనలో అన్ని వర్గాలను సమానంగా చూస్తూ అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని వారు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో దివి శ్రీనివాసులు,చిమట సుబ్బా రావు,దివి వెంకటేశ్వర్లు,ఎం.రామారావు,ఉన్నం కృష ్ణ,బెల్లం వెంకటేశ్వర్లు,కాకుమాని ఆంజనేయులు,దివి కోటేశ్వరరావు,అత్తంటి మాధవరావు,పట్టణ మహిళా నాయకురాల్లు కల్లూరి శైలజ,దివి సుజాత, లక్ష్మీ, కవిత, అశ్విని,రత్తమ్మ,సరిత,ఎస్తేరమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య కళాశాల విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**కందుకూరు,డిశంబర్23,ప్రభాతవార్త:** కందుకూరు పట్టణంలోని కోటారెడ్డినగర్‌లో ఉన్న శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులకు జాతీయ గణిత దినోత్సవాన్ని పురస ్కరించుకుని విద్యార్థినీవిద్యార్థులకు బహుమతులు అందజే శారు.6నుండి 9వ తరగతి విద్యార్థులకోసం ఏర్పాటు చేసిన వివిధ రకాల గణిత ప్రాజెక్టులను కళాశాల ఆవర ణలో ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రధమ, ద్వితియ, తృతియ బహు మతులను అందించారు.ఆర్‌ఐ అనీల్‌కుమార్,ప్రిన్స్‌పాల్‌సురేష్‌బాబు,కోఆర్డినేటర్ శ్రీనివాసరావు,డిఎన్ జి.బ్రహ్మయ్య,ఏవో సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్ పాదయాత్రకు సంఘీభావం

**కందుకూరు,డిశంబర్23,ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా సినీనటులు త్రిపురనేని సాయిచంద్ తలపెట్టిన పాదయాత్ర శుక్రవారం కందుకూరు చేరింది.ఆయనకు సంఘీభావంగా పట్టణంలోని ఆర్యవైశ్యులు ఎదురువెళ్లి పెద్దఎత్తున స్వాగతం పలికారు.గత 9రోజుల నుంచి చెన్నై నుంచి శ్రీరాముల స్వగ్రామమైన పీసిపల్లి మండలం పడమటి పల్లె వరకు ఈ పాదయాత్ర సాయిచంద్ చేపట్టారు.ఈ సందర్భంగా కందుకూరు వచ్చిన ఆయనను ఆర్యవైశ్యులుపెద్దఎత్తున స్వాగతం పలికారు.మాజీ శాసనస భ్యుడు డాక్టర్ దివి శివరాం పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు.పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమా లలు వేసి సాయిచంద్ ఘనంగా నివాళ్లు అర్పించారు.అనంతరం అక్కడి నుంచి పోస్టాఫీస్ సెంటర్ మీదుగా ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ వరకూ వెళ్లారు.కళాశాల డైరెక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కాలేజీ ఆవరణలోకి ఆహ్వానిం చారు.విద్యార్థులతో సాయిచంద్ ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు శివ, శ్రీకాంత్, వేణుగోపాల్‌రావు,మురళి,మోదడుగు నరసింహం,మోదడుగు వెంకటేశ్వర్లు,చక్కా కేశవరావు, లక్ష్మీనారాయణ, ఇస్కాలా మధు,పలువురు ఆర్యవైశ్య మహిళలు హాజరైయ్యారు.

## ఘనంగా సరయు రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు,డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య :** చిరంజీవి యువత గౌరవాధ్యక్షులు,అప్పల సుశీలమ్మ పౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త సరయు రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, సిబ్బంది, చిరంజీవి యువత సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆయనకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి, ఘజమాలలతో స్కరించారు. అనంతరం భారీ కేక్‌లను కట్‌చేసి వారి అనందాన్ని చాటుకున్నారు. నగరంలోని ప్రధాన కూడలైన ఆత్మకూరు బస్టాండ్ సెంటర్, వెంకటేశ్వరపురం, జనార్దన్‌రెడ్డి కాలనీ, ప్రభుత్వ సర్వజనుల ఆసుపత్రి, గాందీబొమ్మ సెంటర్, బాలాజీనగర్, వేదాయపాల్లెం సెంటర్‌లలో పేదలకు అన్నదాన , వస్త్రదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సరయు రాజ్‌కుమార్ మాట్లాడుతు తనపై అభిమానంతో తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారికి కృతజ్ఞులు తెలిపారు. పేదవారికి సేవ చేయ్యాలనే తలంపుతో తమ తల్లి జ్ఞాపకార్ధం సుశీలమ ్మ పౌండేషన్‌ను ప్రారంభించటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పేదవారికి సేవ చయ్యాలనే ఉద్దేశ్యంతో కళ్యాణపండపాన్ని కట్టించి ఉచితంగా ప్రజలకు అందించనున్నామన్నారు. పేద విద్యార్థుల సహాయార్థం ప్రత్యేక కార్యక్రమాలను కూడా ప్రారంభిం చనున్నామన్నారు. తమపై నమ్మకంతో తమను, తమ కుటుంబాన్ని ఆదరించిన పుర ప్రజలకు, ప్రముఖులు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రానున్న మరిన్ని సేవాకార్యక్రమాలు చేసి ప్రజలకు మరింత చేరువ కావాలన్నదే తమ ధ్యేయమన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా పేద వారికి సేవ చేయ్యాలని అన్నదాన కార్యక్రమాలు చేపట్టిన వారికి ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరయు షోరూం సిబ్బంది, చిరంజీవి యువత నాయకులు, హాల్‌మార్క్‌సింబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లపాడు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



**గుడ్లూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం రాళ్లపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిం చారు. కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు జగన్‌మోహన్‌రెడ్డి అస్తవ్యస్తమైన పరిపాలన గురించి వివరించారు. చివరగా గ్రామంలో రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వేరే ఏ ప్రభుత్వం కూడా తీసుకురాలేదన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు ఎంతో పాటు పడ్డారని, వారికి రాజకీయంగా అనేక అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అణగారిన వర్గాలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తుందని విమర్శించారు. ఆయా వర్గాల కోసం వైసీపీ ప్రభుత్వం కొత్తగా చేసింది ఏమి లేదని, ఇది వరకే అమలవుతున్న పథకాలను కూడా నిలిపివేయడం దారుణమని అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి టీడీపీ ప్రభుత్వానికి మధ్య చాలా తేడా ఉందని, ప్రజలంతా ప్రస్తుత పరిస్థితుల్లో మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు కూడా వాస్తవాలను గ్రహించి ఈసారి ఎన్నికలలో టీడీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యనమలమంద రమణయ్య, పాపనబోయిన శ్రీనివాసులు, మైదాల జనార్ధన్, మండల నాయకులు బబ్బూరి నాగేశ్వరరావు, క్లష్టర్ ఇంచార్జీ ఉమ్మనేని సుబ్బారావు, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు మద్దసాని కృష్ణ, నాయకులు గుత్తా మాలకొండయ్య, పువ్వాడి వేణుగోపాల్, ఇతర నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇల్లుంటే పెన్షన్ తొలగించడం అమానుషం



**బుచ్చి డిసెంబర్ 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో పదుమూడున్నర అంకణాలపైన ఇల్లున్న వారికి పెన్షన్ రద్దు చేస్తున్నట్లు నోటీసులు ఇవ్వడం అమానుషమని బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు.నగర అధ్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలోనామినేటెడ్ గంగే రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేసే సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారు. అనేక కుంటి సాకులు చెప్పి సుమారు పది సంవత్సరాల నుండి వస్తున్న పెన్షన్ నేడు ఎత్తివేస్తున్నట్లు ప్రకటించడం దారుణమని అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో శివార్లలో ఉన్న ఇసుకపాళెం,వవ్వేరు,కట్టుబడిపాళెం, రామచంద్రాపురం తదితర గ్రామాలు నగరపాలక పంచాయితీలో కలిసిన నష్టానికి ఇక్కడ 14 అంకణాలు ఉన్న వారికి పెన్షన్లు తొలగిస్తున్నట్లు నోటీసులు ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నించారు. మీ తండ్రి రాజశేఖర్‌రెడ్డి పెన్షన్ ఇస్తే నువ్వు ఎత్తివేయడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. రామచంద్రాపురం,కట్టుబడిపాళెం,ఇస్కపాళెం గ్రామాలలో ఏమాత్రం కోటీశ్వరులు మీరు స్వయాన వచ్చి చూస్తే తెలుస్తుందని అన్నారు.సుమారు 10 సంవత్సరాల నుండి పెన్షన్ డబ్బులతో బ్రతకుతుండే వృద్ధులకు ఇండ్ల కొలతలు వేసి పెన్షన్ తొలగించాలని చూడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.అసలు ఇంటికి పెన్షన్‌కి సంబంధం ఏమిటని వారు ప్రశ్నించారు. పెన్షన్లు తొలగిస్తే పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, గోళ్ల నరసింహులు, ఈగశ్రీనివాసులు, గంగపట్నం శ్రీనివాస్‌తేజా,సందల నాగేశ్వరరావు, బండిమస్తానయ్య, పేజ్జాయి కృష్ణారెడ్డి,తానామణి కంఠ ,నాగసాత తిరుపతయ్య,బోదారపు రవీంద్ర,కత్తిశ్రీనివాసులు, బిజెపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌలు రైతుల్ని ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందజేయాలి

**కావలి రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కౌలు రైతులు వేసిన పంటలు దెబ్బతిని భారీగా నష్టపోయారని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ డిమాండ్ చేశారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ పరిధిలోని పెదరాముడుపాళెం గ్రామంలో శుక్రవారం రైతు దినోత్సవం సందర్భంగా అళహరి సుధాకర్ పొలాలలో వరినాటుతున్న కౌలు రైతులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారికి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు నాగబాబు సూచనలతో రాష్ట్రంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్ర స్థాయిలో తెలుసుకొని నివేదిక ఇవ్వాలని ఆదేశించడం జరిగిందన్నారు. కావలిలో నీళ్లు వుండి కూడా క్రాప్ హాలిడే ప్రకటించడం దురదృష్టకరమన్నారు. వ్యవసాయ మంత్రి కేవలం సర్వేపల్లి, రెండు, మూడు నియోజకవర్గాలకే పరిమితమయ్యాడని తెలిపారు. 2024 సంవత్సరంలో జరగబోవు సాధారణ ఎన్నికలలో పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి అవడం రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరమన్నారు. ఇటీవల పంటలు వేసి నష్టపోయిన కౌలు రైతులకు వైసిపి ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. రాష్ట్ర ప్రజలు పవన్‌కళ్యాణ్ వైపు చూస్తున్నారని రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, కావలి రూరల్ మండల అధ్యక్షులు వెంకయ్య, నాయకులు సుబ్బారావు, వెంకయ్యబాబు, లక్ష్మణ, బాలు, శ్యామ్, సుబ్బయ్యనాయుడు, సంద్ర కళ్యాణ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయంసి డైరెక్టర్ ఓగిరాల సుధాకర్‌కు ఘనసత్కారం



**కావలి రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త**కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన కావలి రూరల్ మండలం నడింపల్లి గ్రామానికి చెందిన ఓగిరాల సుధాకర్‌ను ఆయన నివాసంలో పలువురు సత్కరించారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం సమీపంలో వున్న శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి దేవస్థాన బాధ్యులు పులగం రామారావు, ఎల్లంగారి పార్వతయ్య, చీకుర్తి కోటయ్య, వాయిల చిట్టిబాబు, వాయిల పెంచలయ్య, పులిబాబు, ఓగిరాల రాంబాబు, బక్తాని తాతయ్య, చిరంజీవిలు ఓగిరాల సుధాకర్ నివాసానికి శుక్రవారం వెళ్లి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎయంసి డైరెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో వుండి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## రైతు బంధు పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్..జనసేన నేతలు



**కావలి, డిసెంబరు 23 ప్రభాతవార్త** రైతు సమస్యలపై అహర్నిశలు పాటుపడుతూ, పోరాడుతున్న పవన్‌కళ్యాణ్‌ను రైతు బంధువుగా, రైతు మిత్రుడుగా, కౌలు రైతుల కాపరిగా రాష్ట్ర రైతాంగం భావిస్తోందని, కొనియాడబడుతుందని కావలి జనసేన నాయకులు యం.వి.సిద్దు, తోట శేషయ్యలు తెలిపారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పొలాల్లోకి వెళ్లి శుక్రవారం కావలి జనసేన నాయకులు రైతులను పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. రైతన్నలకు పవన్‌కళ్యాణ్ అండగా వుంటారని వారికి తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నేతలు యం.వి.సిద్దు, తోట శేషయ్యలు మాట్లాడారు. రైతు లేనిదే మనిషి మనుగడ లేదన్నారు. దేశానికి రైతే వెన్నెముక అన్నారు. రైతు కష్టపడితే తప్ప మన కంచంలోకి అన్నం రాదన్నారు. మానవాళిని బ్రతికించే వృత్తిని ఎంచుకున్న రైతన్నలకు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అండగా నిలుస్తున్నారన్నారు. కౌలు రైతులు మరణిస్తే రైతు భరోసా కింద లక్ష రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. జనసేన నేత యం.వి.సిద్దు రైతుగా మారి ఎద్దుల బండిని నడిపారు.జనసేన నాయకులు మనోజ్, చిన్నా, బ్రహ్మయ్య, కార్తీక్, కిషోర్, అశోక్, శ్యామ్, విష్ణు, సురేష్, నరేంద్ర, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణి




**బుచ్చి డిసెంబర్ 23 ప్రభాతవార్త** అచరిత్వా పౌండేషన్ ఆద్వర్యంలో వియానిహోంలో దుప్పట్లు పంపిణి చేశారు. అచరిత్వా పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పిజిడి కృపాల్ ఆద్వర్యంలో 50మంది విద్యార్ధులకు 10 వేల రూపాయాలు విలువచేసే 50 దుప్పట్లు పంపిణి చేశారు. క్రిస్మస్ సందర్భంగాహోమ్‌లో విద్యార్దులతో కలసి కేకుకట్ చేసి విద్యార్దులకు క్రిస్మస్ సందేశం అందించారు. యేసు క్రీస్తు ప్రేమ త్యాగాన్ని గురించి తెలియజేశారు. విద్యార్దులందరు ఒకరిపట్ల ఒకరు అలాంటి ప్రేమనే కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు అంకయ్యపాల్, మస్తాన్, సిస్టర్ రమ తదితరులు పాల్గొన్నారు.

## పరివర్తన సంస్థ అధ్యక్షుడు రెహ్మాన్‌ను పరామర్శించిన కాటంరెడ్డి



**కావలి, డిసెంబరు 23 ప్రభాతవార్త** కావలి పట్టణ మహేంద్ర లేఅవుట్‌లో నివసిస్తున్న పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మహ్మద్ రెహ్మాన్‌ను మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై బ్రెయిన్ సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న రెహ్మాన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరలో పూర్తి ఆరోగ్యంతో బయటకు వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని విష్ణు కోరారు. ఆయన వెంట గోసల గోపాల్‌రెడ్డి, పాలవల్లి పద్మనాభరెడ్డి, అనుమాలశెట్టి శివ, కర్నాటి వెంకట సుబ్బారావు, ఆల్తూరు సతీష్‌రెడ్డి, అప్పల కళ్యాణచక్రవర్తి, కాటంరెడ్డి మల్లికార్జునరెడ్డి, గోపీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి



**కోవూరు,డిసెంబరు 23ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పద్దతులపై అవగాహన పెంచుకోవడమే కాకుండా నైపుణ్యాలను మరింతగా అలవరుచుకోవాలని పీఎస్ మేనిఫేక్చరస్ సంస్త వ్యవస్థాపకులు పి. వెంకట సుమన్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో పరిశ్రమల స్థాపనకు కావాల్సిన నైపుణ్యాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ కళాశాలలో ఏర్పాటు చేసిన జీ హబ్ ద్వారా పరిశ్రమల స్థాపనకు కావాల్సిన వనరులను విద్యార్థులకు సమకూరుస్తున్నామన్నారు. ఈ జీ హబ్ సేవలను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐఈడీసీ విభాగాధిపతి డాక్టర్ చక్రపాణి మాట్లాడుతూ ఎంటర్ ప్రీ ఓనర్ షిప్‌ను ప్రోత్సహించడానికి కళాశాలలో ఏర్పాటు ఏసిన అటల్ ఇంకుయబేషన్ సెంటర్ శ్రీ కృష్ణదేవరాయ కళాశాలతో ఒప్పంద పత్రం ఉందని, ఇప్పటికే 3 సంస్థల స్థాపనకై ప్రీ ఇంక్యుబేషన్ ఒప్పదంలో భాగస్తులు అయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా డాక్టర్ సుమలలిత వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో 3వ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి



**కోవూరు,డిసెంబరు 23ప్రభాతవార్త :** ఎరువులు, పురుగుమందులు విక్రయించే డీలర్లు తప్పనిసరిగా రికార్డులు పారదర్శకంగా పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని సహాయ వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన డీలర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజూ బోర్డులో షాపుకు సంబంధించిన స్టాకు వివరాలు తప్పక నమోదు చేయాలన్నారు. అదేవిధంగా తప్పనిసరిగా ధరల పట్టిక కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్దేశించిన ధర కన్నా ఎక్కు అమ్మటం తమ దృష్టికి వస్తే అటువంటి షాపులపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించేలా డీలర్లు కూడా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, డీలర్లు ఉన్నారు.

## రెండు మట్టి ట్రాక్టర్ల సీజ్



**కోవూరు,డిసెంబరు 23ప్రభాతవార్త :** కోవూరులోని జమ్మిపాలెం ప్రాంతం నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు మట్టి ట్రాక్టర్లను శుక్రవారం ఎస్ఈబీ ఎస్సై శ్రీధర్ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. సీజ్ చేసిన రెండు ట్రాక్టర్‌లను కోవూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈ దాడుల్లో ఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది ఉన్నారు.

– ఈ నెల 27న వేలం కోవూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలో ఇటీవల కాలంలో సీజ్ చేసిన రెండు ద్విచక్ర వాహనాలను ఈ నెల 27వ తేది నెల్లూరు టూటౌన్ ఎస్ఈబీ స్టేషన్‌లో అధికారుల పర్యవేక్షణలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. హీరో హోండా ప్యాషన్ బైక్ 1, సుజుకీ స్కూటీ 1 వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు ఆధార్ కార్డుతో సహా వేలంపాలో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## నెల్‌బాల్ పోటీలో పాటూరు విద్యార్థుల ప్రతిభ



**కోవూరు,డిసెంబరు 23ప్రభాతవార్త :** ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో ఈ నెల 22వ తేది జరిగిన ఎస్‌జీఎఫ్ నెట్‌బాల్ అండర్-14, అండర్-17 విభాగంలో పాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రదానోపాధ్యాయుడు డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ ఆలీ అహ్మద్ తెలిపారు. కోవూరు మండలం పాటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో శుక్రవారం విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన 24 మంది విద్యార్థులు ఎంపికై పాఠశాల పేరును మరింత ఇనుమడింప జేశారన్నారు. ఎంపికైన ఈ క్రీడాకారులు జనవరి నెల 11,12,13 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి నెల్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ బి. వెంకటరమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## దేవాదాయ ధర్మదాయ శాఖ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి

**నెల్లూరు డిసెంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన పొలాలు, దుకాణాలు, లీజు కేటాయింపుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దర్శిగుంట.వాసు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న ఆ కార్యాలయం ఎదుట బిజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేస్తున్నప్పటికీ లీజు కేటాయింపులో దేవాదాయ శాఖ దానిని అమలు చేయకపోవడం ఏమిటన్నారు. దేవాదాయ శాఖ ఆస్తులు కాపాడటంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే చాలా ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయని వాటిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీఐ యాక్ట్ ద్వారా సమాచారం ఇవ్వకుండా ఈఓలు అందరూ కలిసి గౌరవ హైకోర్టులో పిటిషన్ వేసి సమాచారం ఇవ్వకుండా చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ నిరసనలో బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గురవయ్య, బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు, యర్రబోలు.రాజేష్, గడ్డం.విజయకుమార్, వంశీధర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా కార్యదర్శి ఫణిరాజు, బిజేవైఎం నాయకుడు అశోక్‌నాయుడు, సుమన్ ప్రజాపతి, మారం. విజయలక్ష్మి, శ్రీధర్, రమణమూర్తి, కొండయ్య, రాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ బాలుర గురుకులంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు



**నెల్లూరు టౌన్, డిసెంబరు 23, ప్రభా తవార్త:** నెల్లూరు నగరం ఆటోనగర్‌లోని ఆంధ్రప్రదేశ్ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘ నంగానిర్వహించారు. గురుకులం ప్రిన్సిపాల్ టి.కామేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ప్రీ క్రిస్మస్ వేడుకల్లో విద్యార్థులు ధరించిన వివిధ వేషదారణలు ఆకట్టుకున్నాయి. పలు విద్యార్థులు పాటలపాడ ం, నాటికల ప్రదర్శన, నృత్య ప్రదర్శన వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే పాస్టర్ అబెద్నుగో నిజమైన క్రిస్మస్ అంటే యేసు క్రీస్తులా అన్ని గుణాలు కలిగి ఉండి ఆరాధించడం అని తెలుపుతూ నిత్య జీవిత, దైనందిన జీవిత ఉదాహరణలతో పిల్లలను ఉత్సాహపరిచారు. చివరిగా ప్రిన్సి పా ల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల బృందం కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మైనారిటీ గురుకులంలో ప్రతి ఏటా అన్నిమతాల పండుగలను ఘనంగా జరుపు తామని కళాశాల ప్రిన్సిపాల తెలి పారు.విద్యార్థులు తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల బాధలు పట్టని వైకాపా ప్రభుత్వానికి ఎన్నికల్లో బుద్ధిచెప్పాలి



**కొడవలూరు డిసెంబరు23 ప్రభాతవార్త:**రైతుల బాధలు పట్టకి వైకాపా ప్రభుత్వానికి రానున్న ఎని న్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. జాతీయరైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ పిఏసీ సభ్యులు కొణిదల నాగబాబు పిలుపుమేరకు కొడవలూరు మండలం కొత్తవంగల్లు గ్రామంలో జనసేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో రైతులను కలిసి వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు రాష్ట్రంలో వ్యవసాయం పై ఆధారపడి 60శాతం మంది జీవనం సాగిస్తున్నారని, అయితే వైఎస్.జగన్ ముఖ్యమంత్రి అయినవాటి నుండి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంటరుణాలు, రైతులబీమా, ఇన్‌పుట్ సబ్సీడీ, ప్రకృతి వైపరిత్యాల వలన కలిగే నష్టాలు వంటి వాటి పరిహాలు ఇంతవరకు రైతులకు అందలేని ఆవేదన వ్యక్తంచేవారు. నకిలీ విత్తనాలు, కరెంటు రేట్ల పెంపు నానా కష్టాలు అనుభవిస్తున్న రైతులకు ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారికి కనీసం గిట్టుబాటు దర కల్పించటంలో కూడా విఫలం చెందిందన్నారు. రైతుల్లో భరోసా కల్పించేందుకు పల్లెల్లో ఏర్పాటు చేసిన రైతు బసోరా కేంద్రాలు దిష్టబోమ్మలా వెక్కిరిస్తున్నాయన్నారు.కొత్తవంగల్లులో రైతు కేంద్రాల్లో 258 రూపాయలు అమ్మాల్సిన ఎరువు బసా్తలు రూ. 350కి విక్రయిస్తున్నారన్నారు.ప్రస్తుతం వ్యసాయం చేస్తున్న వారిలో 80శాంతం మంది కౌలరైతులేనన్నారు. గిట్టుబాటు ధర లేక వారు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం చోద్యంచూస్తుందన్నారు. కౌల రైతుల కుటుంబాలకు ఆదుకునేందుకు తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ వారి సొంత నిధులనుండి మరణించిన వారి కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్ధికసాయాన్ని అందించారని గుర్తుచేశారు. దీనిని కూడా జరుగనివ్వకుండా ప్రభుత్వం అనేక కుయూకు్తలు పన్నిందని అయినా తమ అధినేత బెదరకుండా ప్రజలపక్షాన నిలబడి పోరాటాలు సాగిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తమకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. నాయకులు మన్నేపల్లి భక్తవత్సలం,వంశీ, ఉమాదేవి, రాజా, సుధాకర్, కంధర్, ప్రతాప్, మౌనీష్, ఇంతియాజ్, బాలాజీ, ప్రశాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు పర్యటన విజయవంతం చేయండి



**కోవూరు డిసెంబర్ 23 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో ఈనెల 30 వ తేది తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు.కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించేందుకు ఇదేం ఖర్మరా బాబు అనే కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. ఇందులో భాగంగా ఈనెల 30 వ తేది కోవూరుకు ఆయన రానున్నారని ఆయన పర్యటనను విజయవంతం చేయడమే కాకుండా ప్రజలలో ప్రభుత్వంపై ఉన ్న వ్యతిరేఖతను ఆయనకు అర్ధం అయ్యేలే వివరించాల్సిన బాధ్యత మనపైన ఉందని అన్నారు. కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ట్రస్టుపేరుతో పంపిణి చేస్తున్న లక్షలాదిరూపాయాల నిధులు ఎక్కడ నుండి వచ్చేయో చెప్పాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఇసుక,మట్టి,గ్రావిల్ మద్యం మాఫియా ద్వారా వచ్చిన కోట్లాదిరూపాయాల నిధులను ట్రస్టుపేరుతో దాందాత్తం చేస్తున్నాడని విమర్శించారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రస్తుతం ట్రస్టుపేరుతో పంపిణి చేయడంలో ఆంతర్యమేమిటని అన్నారు. చంద్రబాబునాయుడు ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు వేలాదిగా వచ్చి విజయవంతం చేస్తున్నారని అన్నారు. వృద్దులకు,వితంతువులకు ఇచ్చిన పెన్షన్లను వివిధ కారణాలు చూపించి పేదలకు వాటిని దూరం చేస్తున్నారని విమర్శించారు.గతంలో ఎప్పుడు లేని విధంగా ఉద్యోగస్తులకు ఒకటో తేదిన జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకొని పోయిందని అన్నారు. కోవూరు టిడిపి ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి మాట్లాడుతు చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేసేలా పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.తొలిసారిగా కోవూరుకు వస్తున్న ఆయనకు భారీ ఎత్తున స్వాగతించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణ చైతన్య,మల్లారెడ్డి,బాలరవి,రవికుమార్,వెంకటేశ్వర్లు,సూరిశెట్టి శ్రీనివాసులు,సాధిక్, మహేష్,పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో ద్వితయస్థానం సాధించిన తేజస్వినీ



**బుచ్చి డిసెంబర్ 23 ప్రభాతవార్త** అత్తిలిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పెడరేషన్ అండర్ 14 బాలికల చదరంగంపోటీలలో నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన గొడ్డేటి హిమ తేజస్వీనీ 6 పాయింట్లకు ఐదుపాయింట్లు సాధించి ద్వితీయ స్థానం సాధించింది. త్వరలో జాతీయస్థాయి చదరంగం పోటీలకు అర్హత సాధించింది. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా మంచి పేరు తీసుకొనిరావాలని ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు చెస్ అసోసియేషన్ కార్యదర్శి మస్తాన్‌బాబు తేజస్వీని, కోచ్ వేముల ప్రదీప్‌ను ప్రత్యేకంగా అభినందించారు.అలాగే పలువురు ఉపాధ్యాయులు తేజస్వీని అభినందనలతో ముంచెత్తారు. బుచ్చిరెడ్డిపాళెంకి మంచి పేరు తీసుకొని వచ్చిందని తేజస్వీని అభినందించారు.కోచ్ ప్రదీప్‌ను ప్రశంసలతో ముంచెత్తారు.

## పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



**బిట్రగుంట, డిసెంబరు 23 ప్రభాతవార్త** ప్రతి పేద విద్యార్థిని, విద్యార్థికి కార్పొరేట్ స్థాయి విద్య అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి చెప్పారు. మండల కేంద్రమైన బోగోలు పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మండల స్థాయిలో 8వ తరగతి విద్యనభ్యసిస్తున్న బాలబాలికలకు బైజూస్ ట్యాబ్‌లను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి చదువుకునేందుకు వారి తల్లిదండ్రులకు భారం కాకూడదని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచితంగా ఎల్‌కెజి నుండి పిజి వరకు ఉచిత విద్యనం దిస్తున్నామని ఆయన చెప్పారు. ఇందుకోసం కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేయడానికి కూడా ముఖ్యమంత్రి వెనుకాడటం లేదన్నారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యనందిస్తే వారి తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తారని తెలిపారు. వారి తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వగలిగిన ఆస్తి విద్య ఒక్కటేనన్నారు. ఇందుకోసం కార్పొరేట్ స్థాయికి పాఠశాలలను మార్చేందుకు నాడు–నేడు ద్వారా మొదట విడత పూర్తయి రెండో విడత కింద నియోజకవర్గంలో ఎంపికైన పాఠశాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మండలంలో విద్యార్థినుల కోసం ప్రత్యేక జూనియర్ కళాశాల ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలను కూడా ప్రైమరీ పాఠశాలలుగా మార్చి చిన్నతనం నుండే వారికి ఆంగ్ల భాషపై పట్టు కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వ బడులంటే ఎంతో చులకనగా వుండేవని ఇప్పుడు ప్రభుత్వ బడులలో అడ్మిషన్లు పొందాలంటే తాము సిఫారసు చేయాల్సిన పరిస్థితి తీసుకొచ్చిన ఘనత సియం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, గ్రామ సర్పంచ్ అనిత, ఎండివో ఆర్.గోవిందరావు, తహశీల్దార్ లక్ష్మీ నారాయణ, కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, వైసిపి నేతలు జనిగర్ల మహేంద్ర యాదవ్, టి.పెంచలయ్య, టి.రమణయ్యనాయుడు, మండల యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, పర్రి అంకులయ్య, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీసిన ఎమ్మెల్యే...**ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అందజేస్తున్న అమ్మఒడి, విద్యాకానుక, పౌష్టికాహారం వంటి వాటిపై ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించి అడిగి తెలుసుకున్నారు. మరెన్నో సంస్కరణలు చేపట్టేందుకు ఉన్నత చదువుల కోసం మీ జగన్ మామయ్య ఇంకా పలు పథకాలు ప్రవేశపెడతారని వారికి భరోసా కల్పించారు.

## రామయోగి ఆశ్రమాన్ని సందర్శించిన నారాయణదాసస్వామి





**సంగం డిసెంబర్ 23 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని యోగిరామ తపోవనంలో ( శ్రీరామయోగి ఆశ్రమం)న్ని అవదూత వెంకయ్యస్వామి వారి ప్రియశిష్యులు శ్రీ అవదూత నారాయణదాసస్వామి శుక్రవారం సందర్శించారు.హిమాలయాలలో బాదరికాశ్రమ నుండి విచ్చేసిన శ్రీ విష్ణుస్వామితో ఆయన కొద్దిసేపు సంబాషించారు.స్వామి వారికి నేపాల్ హియాలయ నుండి తీసుకొనివచ్చిన లక్షరూపాయాలు విలువ చేసే రుద్రాక్షమాలను,హిమాలయాలలో అరుదుగా లభ్యమయ్యే బ్రహ్మ కమలం పుష్పాన్ని నారాయణదాసస్వామికి విష్ణుస్వామి బహుకరించారు. ఆశ్రమంలో స్వామి వారితో సెక్రటరీ కె కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు చలపతి,చంద్రశేఖర్ భక్తులు పాల్గొన్నారు.

## భారతదేశంలో ‘ చంద్రబాబు ’ మించిన సైకో లేరు: ప్రసన్న



**కొడవలూరు డిసెంబర్ 23 ప్రభాతవార్త:** భారతదేశంలో ‘ చంద్రబాబు ’ మించిన సైకో లేరు అని వెల్లడించారు అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి తెలిపారు. కొడవలూరు మండలం, మిక్కిలింపేట సచివాలయం పరిధిలో తాటాకులదిన్నె గ్రామ పంచాయితీలోని చింతచెలిక, పెమ్మారెడ్డిపాలెం గ్రామ పంచాయితీలోని సంగాయపాలెం, జోష్నా నగర్, రమణారెడ్డి గుంట గ్రామాలను శుక్రవారం స్థానిక మండల నాయకులు, కార్యకర్తతో మరియు మండల అధికారులతో కలసి ప్రతి ఇంటింటకు వెళ్లి, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వారి కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను, లబ్ధి వివరాల కరపత్రాలు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రజల ,పార్టీ నాయకుల, కార్యకర్త ఆశీర్వాదం ఉంటుందని తెలియజేశారు. నవరత్నాలు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా మిగిలిపోయో పథకాలు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చారు అని పేర్కొన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ శాశ్వతంగా రాజకీయం సన్యాసం చేస్తారు అని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలిజ్యోతి, సరోజనమ్మ, తహసీల్దారు రమాదేవి, ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం, ఎస్సై సుబ్బారావు, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్థసారధి, హౌసింగ్ ఎఇ రమేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎఇ. రమేష్, ఎంఇఒ వసంతకుమారి, ఐసిడిసిఎస్ ఎపిఎమ్ రుక్మిణి, ఎఓ లక్ష్మీ, ఆర్ఐ మల్లికార్జున్, రాజుపాలెం విఆర్ఓ , కార్యదర్శి , గ్రామ సర్పంచ్, మండల వైసిపి నాయకులు మారంరెడ్డి రంగారెడ్డి, కరిముల్లా, ఇసనాక సునీల్‌రెడ్డి, నీలకఠం శ్రీధర్‌రెడ్డి, పిట్టు సూర్యనారాయణ, కాకి శ్రీనివాసులు, కాకి సుమన్, తిరపతయ్య, ప్రసన్న, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబులు పంపిణి



**కొడవలూరు డిసెంబర్ 23 ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మౌలిక సదుపాయాలు లేకుండా ఎదుర్కొన్న ఇబ్బందులు దృష్ట్యా, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లోని వాద్యార్థులు అత్యుత్తమ ప్రమాణాలతో ప్రపంచ స్థాయిలో పోటీపడాలన్న లక్ష్యంతో, వారికి ఉన్నత స్థాయి సాంకేతిక పరిజ్ఞానం అందించాలని నిర్ణయించారు అని కోవూరు ఎమ్మెలే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం, గండవరం గ్రామ పంచాయితీలోని జెడ్పీ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణి కార్యక్రమాని కొడవలూరు ఎంఇవో జి.వసంతకుమారి, విడవలూరు ఎంఇవో వి. నాగపద్మ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోవూరు ఎమ్మెలే ప్రసన్నకుమార్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా అయన 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులు పంపిణి చేశారు. అనంతరం ఈ శుభతరుణంలో ఆయన విద్యార్థిని, విద్యార్థులతో సంతోషాన్ని పంచుకుంటూ ఫోటోలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ కొడవలూరు, విడవలూరు మండలంలో 25 పాఠశాలలకు గాను 1094ట్యాబ్‌లను ఇవ్వటం జరిగింది అని అన్నారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కొరకు ఎన్నో సదుపాయాలను కల్పించారు అని తెలిపారు. అందులో భాగంగా పాఠశాలలో విద్యార్థు కోసం టాయిలెట్స్, క్లాస్ రూమ్స్‌లో టేబుల్స్, ఫ్యాన్స్, త్రాగునీటి సమస్య లేకుండా ఆర్వోప్లాంట్స్, జెవి కిట్స్, మొదలగు మౌలిక సదుపాయాలతో పాటు విద్యార్థుల కొరకు అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారు అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ వీరి చలపతిరావు మాట్లాడుతూ బైజూస్ యాప్ ప్రవేశపెట్టడం వలన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం వలన భావితరాలకు బంగారు భవిష్యత్తు ఉటుందన్న నగ్నసత్యం తెలుసుకున్న ఒకే ఒక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. కాబట్టి ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేయని పనులను చేస్తున్న ముఖ్యమంత్రిని శాశ్వతంగా ముఖ్యమంత్రి చేసుకోవలసిన భాద్యత మనందరికి ఉంది అని, ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రు ఒక్కసారి ఆలోచించండి అని అన్నారు. తదుపరి ఈ కార్యక్రమంలో విడవలూరు మండలంలోని అలగానుపాడు, వావిళ్ళ, దంపూరు గ్రామల రీసర్వేలో భాగంగా భూహక్కు భూరక్ష పథకం ద్వారా పొలాలకు సంబంధించిన పట్టాలను రైతుకు ఎమ్మెల్యే చేతుల మీదగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలిజ్యోతి, సరోజనమ్మ, తహసీల్దారు రమాదేవి, ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం, సిఐ కోటేశ్వరరావు,ఎస్సై సుబ్బారావు, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్థసారధి, హౌసింగ్ ఎఇ రమేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎఇ. రమేష్, ఐసిడిసిఎస్ ఎపిఎమ్ రుక్మిణి, ఎఓ లక్ష్మీ, ఆర్ఐ మల్లికార్జున్, రాజుపాలెం విఆర్ఓ , కార్యదర్శి , గ్రామ సర్పంచ్ , మండల వైసిపి నాయకులు ,కరిముల్ల, మారంరెడ్డి రంగారెడ్డి, ఇసనాక సునీల్‌రెడ్డి, నీలకఠం శ్రీధర్‌రెడ్డి, పిట్టు సూర్యనారాయణ,కాకి శ్రీనివాసులు, కాకి సుమన్,కంబాకంకృష్ణ, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు



**కోవూరు,డిసెంబరు 23ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని నెల్లూరు కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శుక్రవారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు ఇస్తున్న ప్రోత్సాహాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ కిషోర్–అనిత దంపతులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల్లో ఇబ్బందులు పడ్డ ప్రజానీకాన్ని ఆదుకోవడంలోనూ, కరోనా సమయంలో కూడా ప్రజలను ఆదుకోవడంలో కిషోర్ దంపతులు చేసిన సేవా నిరతి ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సభను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రతాప్,ఆశ్రమ నిర్వాహకులు రామచంద్రశర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కార్పొరేషన్ పాఠశాలలో ప్రీ క్రిస్మస్ సంబరాలు



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 20వ డివిజన్ కొండాయపాళెం ప్రాంతంలోని నగరపాలక సంస్థ పాఠశాలలో ప్రీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మేయర్ కేక్‌ను కట్ చేసి పిల్లలకు పంచి పెట్టి నిరుపేదలకు మేయర్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఈ పాఠశాలలో ప్రీ క్రిస్మస్ వేడుకలను జరుపకోవడం అభినందనీయమని, వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావును ప్రశంసించారు. ప్రేమ, శాంతిని సూచించే క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతలతో ముఖ్యనేతలతో సమీక్ష సమావేశం



**నెల్లూరు డిసెంబర్ 23, ప్రభాతవార్త–వైద్యం** ఉమ్మడి నెల్లూరు జిల్లా ఆత్మకూరు, గూడూరు, వెంకటగిరి, నెల్లూరు నగర, రూరల్ సూళ్ళూరుపేట నియోజకవర్గాల టీడీపీ ప్రధాన నేతలతో నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్‌లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 28, 29, 30 తారీఖుల్లో మాజీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు ఈ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంలో ఆ పర్యటనను విజయవంతం చేయడానికి మాజీ శాసనసభ్యులను, సీనియర్ నాయకులను పర్యటన జరుగు నియోజకవర్గాల్లోని మండలాలకు, మండలాల వారీగా పరిశీలకులుగా నియమించి, బాధ్యతలు అప్పగించారు. పని విభజన చేసి, పలువురు నాయకులకు బాధ్యతలు అప్పగించారు. ఈ సమీక్షలో గూడూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాశం.సునీల కుమార్, మాజీమంత్రి పరసారత్నం, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు జడ్.శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి విజేతారెడ్డి, పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక.భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆఫీసు ఎదుట రైతుల ఆవేదన



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్‌కు సర్వేపల్లి నియోజకవర్గ కోవూరు రైతులు మాండూస్ తుఫానుకు దెబ్బ తిన్న రైతులకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతులకు తీవ్రంగా ఎరువులు కొరత ఉందని, ఎస్‌డీఆర్ఎఫ్ మరియు ఎన్‌డిఆర్ఎఫ్ నామ్స్ ఎవరి కోసం మనీ రైతులు గొంతు కోయడం కాదా అని ఇన్సూరెన్స్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నారని రైతులు పండించిన పంటలకు పూర్తిగా ఎంఎస్‌పీ అనగా గిట్టుబాటు ధరలు లేక నానా ఇబ్బందులు పడు తున్నారు. దీనిని వెంటనే పరిష్కరించాలని ముందుగా తుఫాను దాటికి దెబ్బ తిన్న రైతాంగానికి పరిహారం ఇచ్చేందుకు కమిటీని ఏర్పాటు చేసి రైతాంగానికి నష్టం ఎంత జరిగిందో తేల్చాలని రైతులు కలెక్టరేట్ ధర్నా గేట్ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. దానిలో భాగంగా ఇదేమి కర్మ రైతులకు అంటూ నినాదాలు చేశారు. అనంతరం డీఆర్‌వో అరుణమ్మకు వినతిపత్రం సమర్పించి జిల్లాలో రైతులు పడుతున్న ఆవేదనను ఆమెకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షుడు రావూరు రాధాకృష్ణనాయుడు, నెల్లూరు పార్లమెంటు రైతు అధ్యక్షుడు ఎన్.ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సుందర్‌రామిరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మి సురేంద్ర, పొదలకూరు మండల అధ్యక్షులు తలచిరు మస్తాన్‌బాబు, వెంకటాచలం మండలం అధ్యక్షులు రాజాయాదవ్, టిపి గూడూరు మండల అధ్యక్షులు ఎస్.సురేష్‌రెడ్డి, ముత్తుకూరు మండల అధ్యక్షులు పి.రామ్మోహన్‌రెడ్డి, మనుబోలు మండల అధ్యక్షుడు జి.రామకృష్ణారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి వి.మస్తానయ్య, తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.రామారావు, మామిళ్లపల్లి శ్రీనివాసులునాయుడు, ఎస్సీ సెల్ తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షులు పి.కాంతారావు మరికొందరు నాయకులు, రైతులు, గంధం రమేష్, సుధాకర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అపోలోలో అందుబాటులోకి రోబోటిక్ సర్జరీ




**నెల్లూరు డిసెంబర్ 23, ప్రభాతవార్త–వైద్యం** నెల్లూరు అపోలో స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇప్పటి వరకు మహానగరాలకే పరిమితం అయిన రోబోటిక్ సర్జరీ యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చారు. మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలో అత్యాధునిక టెక్నాలజీతో నిర్వహించే ఈ రోబోటిక్ సర్జరీ ఇప్పటికే విజయవంతం అయింది. నెల్లూరు జిల్లాతోపాటు చుట్టుపక్కల జిల్లాల వారి సౌకర్యార్థం ఈ రోబోటిక్ సర్జరీని అపోలో వారు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు శుక్రవారం అపోలో ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆ వైద్యశాల ఆర్థోపెడిక్ సీనియర్ కన్సల్టెంట్, రోబోటిక్ నీరిప్లేస్మెంట్ సర్జన్ మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ ద్వారా ఖచ్చితత్వంతోపాటు రోగికి ఎటువంటి ఇబ్బంది, నొప్పి లేకుండా, రోగి త్వరగా కోలుకుంటాడని వివరించారు. రోగి సీటీ స్కాన్ ఆధారంగా ఏ భాగంలో ఆపరేషన్ చేయాలో ఒక ఖచ్చితమైన ప్లానింగ్ ఏర్పాటు చేసుకుని రోబోటిక్ ఆర్మ్ అసిస్టెండ్ టెక్నాలజీతో వైద్యులు చికిత్సను పూర్తి చేస్తారని చెప్పారు. తద్వారా రోగి త్వరగా కోలుకోవడంతోపాటు, చికిత్స అనంతరం కూడా నొప్పి లేకుండా, తన సాధారణ కార్యకలాపాలను కొనసాగించుకోగలన్నారు. మా ఆసుపత్రిలో రోబోటిక్ సర్జరీని ప్రారంభించిన తొలిరోజే రెండు ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ సమావేశంలో ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరామ్‌సతీష్, వైద్యులు పమ్మి.కార్తీక్‌రెడ్డి, పృధ్వి, వివేకానందరెడ్డి, శశిధర్‌రెడ్డి, శ్రీనివాసన్‌లు పాల్గొన్నారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి



**కోవూరు,డిసెంబరు 23ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు బాధ్యతగా విధులు నిర్వహించి కేంద్రాలకు మరింత పేరు తేవాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని గండవరం ప్రాంతంలో శుక్రవారం అంగన్‌వాడీ ఆయా లుగా పనిచేస్తూ ప దోన్నతి పొందిన ఎల్.కామాక్షి, టి.మమతలకు అంగన్‌వాడీటీచర్లుగా పదోన్నతి నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ మంచి అవకాశానిన వారు పూర్తిస్థాయి లో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధిక, జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు సుజాత, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి



**కావలి, డిసెంబరు 23 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలి పర్యటనను ప్రతిష్టాకరంగా తీసుకొని విజయవంతం చేసి చంద్రబాబు ప్రశంసలు అందుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు నాయకత్వంలో శుక్రవారం కావలి పట్టణ మన్నెం గోపాలకృష్ణారెడ్డి కళ్యాణమండపం, వైకుంఠపురంలోని ఎస్ఎస్ అపార్ట్‌మెంట్, వాయునందన ప్రెస్ వీధిలోని ఎవిఆర్ కళ్యాణమండపంలో టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జులు, నేతలతో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మాజీ డైరెక్టర్, టిడిపి సీనియర్ నాయకురాలు తాళ్ళపాక అనురాధ, క్లస్టర్ పరిశీలకులు దావా పెంచలరావు, కొల్లూరు బాలకృష్ణ చౌదరి, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, తదితర ముఖ్య నాయకులు మాట్లాడారు. ఈ నెల 29వ తేది మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలికి వస్తున్నారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎంతో ప్రతిష్టాకరంగా తీసుకొని చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలన్నారు. బాబు పర్యటన కేక వైసిపిలో దడ పుట్టించాలన్నారు. కావలి, కందుకూరు,కోవూరులలో బాబు పర్యటన వున్నందు వల్ల పోటీలు పడుతూ కావలి పర్యటన విజయవంతం చేసి ప్రత్యేకతను చాటిచెప్పాలన్నారు. బాబు పర్యటన విజయవంతంతో ఈ నియోజకవర్గంలో టిడిపి బావుటా ఎగురవేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబు రాక కోసం ప్రజలు నీరాజనం పలికేందుకు సిద్దంగా వున్నారన్నారు. ఈ సమావేశాలలో పట్టణంలోని టిడిపి నాయకులు, టిడిపి మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.